పనులను పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, తదితరులు

తక్ పట్టికి తప్పని తిప్పలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు అడుగడుగునా అగ్ని పరీక్షలు పెడుతున్నారు. రైతు గోడు వినే పరిస్థితిలో మార్కెట్ పాలకమండలి, అధికారులు లేకపోవడం శోచనీయం. వ్యవసాయ మార్కెట్‌కు పంటను తీసుకువచ్చిన రైతుకు వరుస సంఖ్య కోసం(లాట్ నంబర్) వేచి చూడాలి. ఆ తరువాత ధర, తూకం, ఎవరు టెండర్ వేశారో తెలుసుకునే (ఆన్ లైన్ రసీదు) తక్ పట్టి కోసం లైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అనునిత్యం ఈ విధానం వల్ల రైతులు తిప్పలు పడుతున్నారు. రైతుల గోడు వినడానికి అటు పాలకమండలి, ఇటు అధికారులు నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు. విత్తనం వేసినప్పటినుండి పంట చేతికొచ్చే దాకా రైతుకు కష్టం తప్ప ఏమీ లేదని రైతులు వాపోతున్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్‌లో తక్ పట్టి కోసం రైతుల ఆరాటం చూసి అయ్యో పాపం అనని వారు లేరంటే ఆ బాధ ఎంత వర్ణనాతీతం ఉందోఅర్థం చేసుకోవచ్చు. ఇలాంటి కష్టాలు రైతులకు అనునిత్యం ఉన్నాయి. తక్‌పట్టి ఇవ్వడానికి కంప్యూటర్స్‌ను సిబ్బందిని నియమించి రైతులకు వెనువెంటనే ఈనామ్ సేవలు అందేలా అధికారులు, పాలకమండలి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తక్ పట్టి కోసం ఇబ్బంది పడుతున్న రైతులు

వైసిపి ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీగా బుట్టా రేణుక

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వైసిపి ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీగా ఎట్టకేలకు బుట్టా రేణుక పేరే ఖరారైంది. వైసిపి అధిష్టానం శుక్రవారం ఆరో జాబితాను విడుదల చేసింది. అందులో కర్నూలు జిల్లా నుంచి ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీగా బుట్టా రేణుకను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా ఆమె నియామకంపై అనేక ప్రచారాలు జరిగాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేగా చెన్నకేశవ రెడ్డి ఉన్నారు. ఇటీవల ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీగా మాచాని వెంకటేష్‌ను నియమించారు. కొన్ని రోజులకే వైసిపి అధిష్టానం మళ్లీ కొత్త ఇన్‌ఛార్జీని నియమించింది. స్థానికంగా పద్మశాలి సామాజికవర్గ ఓట్లు ఎక్కువగా ఉండడంతో బుట్టా రేణుకకు సమన్వయకర్త బాధ్యతలు అప్పగించారు. 2014లో ఆమె వైసిపి కర్నూలు ఎంపీగా గెలుపొందారు. తర్వాత టిడిపిలోకి వెళ్లినా.. 2019 ఎన్నికలకు ముందు సొంత గూటికి చేరారు.

కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు పాతబస్తీ పూల బజార్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్లే రోడ్డులో శంకర్ మిఠాయి కొట్టు ముందు బాగా ఉండే కల్వర్టును తొలగించి వారం రోజులు అవుతున్నదని తిరిగి పునర్నిర్మాణం పనులు ప్రారంభించకుండా వదిలివేయడం వల్ల పాతబస్తీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం తొలగించిన కల్వర్టు ప్రాంతాన్ని సిపిఎం నాయకులు బృందంగా ఏర్పడి సందర్శించారు. ఎప్పుడు రద్దీగా ఉండే పాత బస్తీలో బాగా ఉండే కల్వర్టును తొలగించి రిలయన్స్ కేబుల్ వైర్లు ఉండడం వల్ల తిరిగి మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. దానివల్ల వన్ టౌన్ నుండి జొహరాపురం, బుధవారపేట, గడ్డ, గరీబ్ నగర్ ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు గాని, పాదచారులకు గాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇది పాలకుల, అధికారుల నిర్లక్ష్యం అని విమర్శించారు. దారి మళ్లించే బోర్డులు కూడా పెట్టకపోవడం వాహనదారులు అక్కడి దాక వచ్చి వెనదిరిగిపోవడం దానివల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి చాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు కర్నూలు శివారు కాలనీల నుండి పాతబస్తీలోకి రావాలన్నా ,పాతబస్తీ నుండి సరుకులు కొనుక్కొని శివారు కాలనీలకు వెళ్లాలన్నా ఆ రోడ్డు ప్రధానమైనది కావడం, ఆ రోడ్డులో కల్వర్టు తొలగించడం వల్ల ప్రజలు పడే ఇబ్బంది అంతా ఇంతా కాదని విమర్శించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం పనులు వేగవంతం చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్ ,రామకష్ణ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా సిఐల బదిలీలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో పలు స్టేషన్లలో పనిచేస్తున్న సిఐలకు పోలీస్ శాఖ భారీ ఎత్తున బదిలీలను చేపట్టింది. కర్నూలు ఎస్పి కార్యాలయ విఆర్‌ఎ ఉన్న ఆరుగురు సిఐలను కర్నూలు రేంజ్ విఆర్‌కి బదిలీ చేసింది. ఇందులో సిఐలు ఎం. ఉపేంద్రబాబు. ఎం.ఆదిలక్ష్మమ్మ, యు.లక్ష్మయ్య, కె. శ్రీనివాస నాయక్, కె. శ్రీ రామ్, ఎం.నాగ శేఖర్ ఉన్నారు. ఇదివరకే వివిధ స్టేషన్లో అటాచ్‌డ్‌గా పనిచేస్తున్న ఐదుగురు సిఐలకు అదే స్టేషన్లలోనే వారిని రెగ్యులర్‌గా పనిచేసే విధంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో కర్నూలు వన్ టౌన్ పిఎస్ లో వై. పవన్ కుమార్, కర్నూలు పిఎస్‌లో అడిషనల్ పోస్టులో ఆర్.సోమశేఖర్ రెడ్డి, పత్తికొండ రూరల్ సర్కిల్లో వై.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెల్దుర్తి సర్కిల్‌లో ఎం. సురేష్ కుమార్ రెడ్డి, కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పి.గౌతమి ఉన్నారు. కర్నూలు రేంజ్ విఆర్ లో ఉన్న ఎం సుధాకర్ ను కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ కు, ఎ. రామకష్ణయ్యను గోనెగండ్లకు, ఎ. వేణుగోపాల్ ను సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ సెల్ కు, ఇ. జయన్నను ఫ్యాక్షన్ జోన్ కు, ఎల్ .విజయలక్ష్మిని ఆదోని పిసిఆర్ కు, కర్నూలు విఆర్ పనిచేస్తున్న ఎన్. వెంకటరమణ. సిసిఎస్ కర్నూలుకు పిసిఆర్ ఆదోనిలో పనిచేస్తున్న ఎం. రామాయనాయుడు (అడిషనల్ పోస్ట్) ను కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు, డి.హాజీవలిని కర్నూల్ దిశ పిఎస్ కు బదిలీ చేశారు.

ఎస్పీ కృష్ణకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవికుమార్

కర్నూలు సెబ్ సూపరింటెండెంట్‌గా ఎస్.రవికుమార్ బాధ్యతలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు సెబ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సూపరింటెండెంట్‌గా ఎస్. రవికుమార్ భాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు పని చేసిన సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్ డిసిపి లాఅండ్‌ఆర్డర్ విజయవాడకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్.రవికుమార్ వచ్చారు. పెనుకొండ అనంతపురం జిల్లా , పుట్టపర్తి సత్యసాయి జిల్లాలలో పని చేశారు. సత్యసాయి జిల్లా , పుట్టపర్తిలో పని చేస్తూ అక్కడి నుండి బదిలీ పై కర్నూలు జిల్లాకు వారు వచ్చారు. జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా, ఇసుక, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అరికడతామని తెలిపారు.

ఎస్. రవికుమార్ గురించి: స్వస్థలం...రాష్ట్రం రాష్ట్రం నల్గొండ జిల్లా కోదాడ మండలం గనపవరం. ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గా 1998 సంవత్సరంలో ఎక్సైజ్ శాఖలో చేరారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగుతున్నారు.

ఉప్పర్లపల్లి సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష - మద్దతు తెలిపిన గ్రామస్తులు

ప్రజాశక్తి-తుగ్గలి

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట నిరాహార దీక్షలు శుక్రవారం చేపట్టారు. ఈ దీక్షకు గ్రామస్తులతో పాటు, వివిధ ప్రజా సంఘాలు మద్దతును పలకాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు మండల అధ్యక్షులు రంగస్వామి, రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, రంగరాజు మాట్లాడారు. ఉప్పర్లపల్లి గ్రామంలో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అటు అధికారులు, ఇటు గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడంతో గ్రామంలో సమస్యలు తీవ్ర రూపం దాల్చాయన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, మురుగు కాలువలను క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఉప్పర్లపల్లి నుండి జొన్నగిరి మెయిన్ రోడ్డు దగ్గర ఉన్న గుంతను పూడ్చి కల్వర్టు నిర్మించాలని, స్మశానం వాటిక దగ్గర రెండో చెక్ డ్యామ్ నిర్మించాలని, దానికి విస్తీర్ణత కూడా చూపించాలన్నారు. ఎస్‌సి కాలనీ నుండి చెరువు తండా, బేతపల్లి రోడ్డుకిరువైపులా చెట్లను తక్షణమే తొలగించాలని, ప్రభుత్వం మంజూరు చేసిన సచివాలయం రైతు భరోసా, గోడౌన్ తదితర భవనాల నిర్మానాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే దీక్షను ఇలాగే కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే పలుసార్లు అధికారులకు తెలిపినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని అటువంటి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మాత్రం ప్రతి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఒక ప్రక్క చెబుతున్నప్పటికీ, ఇక్కడ అధికారులు మాత్రం ఉప్పర్లపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు నాగార్జున, బంజారా సంఘం నాయకులు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిపిఎం దీక్షకు టిడిపి మద్దతు

మండలం పరిధిలోని ఉప్పర్లపల్లిలో సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం సిపిఎం చేపట్టిన దీక్షకు టిడిపి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మాజీ సర్పంచి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి తుగ్గలి వల్లే వెంకటేష్ తదితరులు దీక్ష శిబిరం దగ్గరకు పోయి మద్దతున ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పర్లపల్లి గ్రామంలో ప్రజల పలు సమస్యలపై సతమతమవుతున్నారని గ్రామపంచాయతీ పట్టించుకోవడంలేదని వారు తమ ఆందోళన వ్యక్తం చేశారు.

దీక్షలో మాట్లాడుతున్న నాయకులు శ్రీరాములు, రంగస్వామి కొండారెడ్డి

నిరుద్యోగులను మోసగించిన జగన్

- టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోని నిరుద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మోసగించారని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు విమర్శించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం సమీపంలో టిడిపి ఆధ్వర్యంలో చేపలు అమ్ముతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిటి.నాయుడు పాల్గొని మాట్లాడారు. ప్రతేడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే తక్కువ పోస్టులతో డీఎస్సీ విడుదల చేయడం బాధాకరమన్నారు. అనేక ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

క్రిష్ణగిరిలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్‌నాయకులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

యుటిఎఫ్ వెల్దురి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం భోజనవిరామ సమయంలో జరిగింది. పోస్టర్లను జడ్‌పి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్పన ఆవిష్కరించి పాత పెన్షన్ సాధన అనివార్యమని, ఈ దశగా ప్రభుత్వం కృషిచేయాలన్నారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగభద్రత లేదన్నారు. యుటిఎఫ్ పోరాటాలు మరింత ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు టిఎల్ నారాయణ రెడ్డి, ప్రధానకార్యదర్శి నాగరాజు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు శివప్రసాదరెడ్డి,కెంగార మోహన్ , జిల్లాకౌన్సిలర్లు డి.రాములు, సహధ్యక్షురాలు హసీనా, ఆర్థికకార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలకేంద్రంలోని ఎంఆర్ఒ, తహశీల్దార్ , పోలీస్ స్టేషన్ , సచివాలయాలు, మోడల్ స్కూల్ ,వ్యవసాయశాఖ కార్యలయ ప్రాంగణాల్లో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్లను మండల బాధ్యులు అతికించారు.

ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

పోలీసులను అభినందించిన ఎస్పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మృతి చెందిన కానిస్టేబుల్‌కు తోటి బ్యాచ్ పోలీసులు స్పందించి ఆదుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. రూ. 2 లక్షల 12 వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించిన పోస్టాఫీసు బాండ్ లను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. తిమ్మన్న (హెచ్. సి 177) కర్నూలు ఆర్ముడు రిజర్వుడు హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తూ 2023 డిసెంబర్ 15 న గుండెపోటుతో మృతి చెందారన్నారు.ఆయనకు నలుగురు కుమార్తెలు , ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు పెళ్ళిఅయిందన్నారు. ఇంకా ఇద్దరికి పెళ్ళి కావాల్సి ఉందన్నారు. ఈ సంధర్భంగా తమ తోటి హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి ఆదుకునేందుకు 1994 బ్యాచ్‌కు చెందిన కర్నూలు , అనంతపురం, ప్రకాశం , తిరుపతి, చిత్తూరు, హైదరాబాద్, నంద్యాల జిల్లాలలో పని చేస్తున్న సివిల్ , ఎఆర్ , ఎపిఎస్‌పి పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్‌పి జి. నాగబాబు, ఆర్‌ఐలు పోతలరాజు, జావేద్ 1994 బ్యాచ్ పోలీసులు పాల్గొన్నారు.

పార్కును ఎందుకు అభివృద్ధి చేయరు: పిపిఎస్‌ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కోట్ల రూపాయలు వెచ్చించి నగరంలో అనేక పార్కులు అభివృద్ధి చేస్తున్న నగరపాలక సంస్థ అధికారులు పాలకవర్గం శివాలయం గుడి సమీపంలోని అశోక నగర్ పార్కు అభివృద్ధిపై మారుతల్లి ప్రేమ చూపిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. శుక్రవారం స్థానిక అపార్టుమెంట్లు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఆ ప్రాంతంలో పర్యటించింది. 1986లో నేను కౌన్సిలర్‌గా పదవి కాలం పూర్తయ్యే నాటికి అశోక్ నగర్ పార్కు పూర్తి అయిందని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి తెలిపారు. అప్పటినుండి అధికారుల నిర్లక్ష్యం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని విమర్శించారు. 50 ఏళ్ల క్రితం స్థానిక ప్రజలుదాదాపు రూ.20 కోట్ల విలువైన భూమిని మున్సిపాలిటీకి అప్ప చెప్పారన్నారు. మున్సిపాలిటీగా ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు ప్రహరీ గోడలు కట్టడం కూలిపోవడం మళ్లీ కట్టడం వల్ల పార్కు ఎత్తు పెరిగిందే తప్ప మొక్కలు పెరగలేదని విమర్శించారు. అపార్టుమెంట్ల అసోసియేషన్ ప్రతినిధులు విజయ్, సురేష్ మాట్లాడుతూ అందరితోపాటు అన్ని రకాల మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నా ఎంతో చరిత్ర గల అశోక్ నగర్ పార్కును ఎందుకు అభివద్ధి చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. మీరు అభివృద్ధి చేయండి నిర్వహణ బాధ్యత మేము తీసుకుంటామని వివిధ అపార్మెంట్ల, కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు శేఖర్, వెంకట్రామిరెడ్డి, చాంద్‌బాషా,ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, వేణుగోపాల్, న్యాయవాదులు శ్రావణ్, రవి, అధికారులను కోరారు. ఈ పర్యటనలో నగర నాయకులు ఏ వెంకటేశ్వర్లు, సివి. వర్మ, ఎస్ఆర్ .గౌడు పాల్గొన్నారు.

పార్కుస్థలాలను పరిశీలిస్తున్న పిపిఎస్‌ఎస్ నాయకులు

అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం: గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్: రాష్ట్రంలో వైసిపి ఆరాచక పాలనకు స్వస్తి పలుకదామని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం తిప్పాయి పల్లే గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి గౌరుచరిత ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి గౌరు వెంకట రెడ్డి పాల్గొన్నారు. బాబు షశ్యురిటీ – భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం లో తిప్పాయి పల్లే గ్రామ వైసిపి కీలక నేతలు, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,రాఘవ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మొహమ్మద్ రఫీ, రమణయ్య, కురువ రవి, రమణ రెడ్డి, మద్దిలేటి తో పాటు 50 కుటుంబాలు వైసిపిని వీడి గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిప్పాయి పల్లే గ్రామ టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, కృష్ణ, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల నాయకులు లక్ష్మీ కాంత రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, పాణ్యంవాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

సొసైటీలనుబలోపేతం చేస్తాం

కెడిసిసిబి చైర్ పర్సన్ ఎస్‌వి.విజయ మనోహరి

ప్రజాశక్తి-మద్దికేర

జిల్లాలోని సొసైటీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని కెడిసిసిబి జిల్లా చైర్మన్ విజయ మనోహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మద్దికేర సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనఔషధి మందుల షాపును ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 99 సొసైటీలో మద్దికేర సొసైటీ డిపాజిట్లలోకాని రుణాలు వసూలు చేయడంలో సక్రమంగా పనిచేస్తుందని అన్నారు. జిల్లా కెడిసిసి బ్యాంకు మీద ఆధారపడకుండా రైతులకు సొసైటీ సొంత నిధులు ఇస్తూ తిరిగి రుణాలు కట్టించుకుంటూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సొసైటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోల్డ్ లోన్స్, వెహికల్ లోన్స్ వంటి స్కీముల ద్వారా ప్రజలకు రుణాలు ఇస్తూ అభివృద్ధి చెందిన మంచి సొసైటీ అని హర్షం వ్యక్తం చేశారు. మిగతా సొసైటీలో కూడా మద్దికేర సొసైటీని ఆదర్శంగా తీసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శాంతన్న , ఎంపిపి అనిత యాదవ్, జడ్‌పిటిసి మురళీధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పకీరప్ప, పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు, సొసైటీ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కెడిసిసి చైర్మన్ విజయమనోహరి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, బివై.రామయ్య

దీర్ఘకాల పెండింగ్ పనులకు ఎమ్మెల్యే పరిష్కారం

ప్రజాశక- కర్నూలు క్రైమ్

20 ఏళ్ల నుండి 14వ వార్డులో అపరిస్కృతంగా ఉన్న వార్డు సమస్యలను ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రత్యేకదృష్టి పెట్టి పరిష్కరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటర్ పైప్ లైన్ పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక వార్డ్ నాయకులు కో ఆప్షన్ మెంబర్ శ్రీరాములు, పార్టీ నాయకులు రెడ్డి మంజులత, క్లస్టర్ ప్రెసిడెంట్ కేదార్ నాథ్, షౌకత్‌అలీ, ఖాసీం, సునీత, రమేశ్వరి, అబ్దుల్లా, షేక్‌షా,రాముడు, అన్వర్, శివరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.50 లక్షల తో కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన

25వ వార్డులో రూ.50 లక్షలతో బిర్లా గేట్‌లో కమ్యూనిటీ హాల్ కొరకు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మేయర్ బివై రామయ్య, నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, గడ్డం రామకృష్ణశంకుస్థాపన చేశారు.

భారీగా నగదుబంగారం వెండి స్వాధీనం

రూ.4.59 కోట్ల నగదు స్వాధీనం

ప్రజాశక్తి వెల్దుర్తి/క్రిష్ణగిరి

అక్రమంగా ప్రయివేటు ట్రావెల్ బస్సులో తరలిస్తున్న బంగారు, వెండి, రూ.4.59 కోట్లనగదును వెల్దురి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వెల్దుర్తి సర్కిల్ పోలీసుల తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి క్రిష్ణగిరి మండలం అమకుతాడు టోల్ ప్లాజా దగ్గర వెల్దుర్తి క్రిష్ణగిరి సర్కిల్ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి కోయంబత్తూర్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులో నలుగురు వ్యక్తుల దగ్గర నుండి సుమారు రూ.నాలుగు కోట్ల 59 లక్షల నగదుతో పాటు భారీగా బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో సిఐ సురేష్ కుమార్ రెడ్డి, వెల్దుర్తి ఎస్ఐ పి.చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఖాజా క్రిష్ణగిరి ఎస్ఐ ఎం.చంద్రశేఖర్ రెడ్డి వారి సిబ్బందిని జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ అభినందించారు.

ప్రజలందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి: డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తి పట్టణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం స్థానిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య పాల్గొన్నారు. ఎఎన్ఎం ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష క్యాంపులో చేస్తున్న వైద్య సేవల గురించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం క్యాంపులో బిపి, షుగర్,క్యాన్సర్ తదితర పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జడ్పిటిసి సుంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విరుపాక్షిని శాలువాతో సన్మానిస్తున్న కార్యకర్తలు

జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

- వైసిపి ఇన్‌ఛార్జీ విరుపాక్షి

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్రంలో పేదలు సంతోషంగా ఉండాలంటే మరోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని వైసిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ విరుపాక్షి తెలిపారు. శుక్రవారం ఆలూరు మండలంలోని హత్తి బెళగల్, అగ్రహారం, కురువళ్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చేయూత, ఆసరా, అమ్మ ఒడి పథకాల ద్వారా అవ్వ, తాతలు, అక్క, చెల్లెమ్మలను ఆదుకుంటున్నారని తెలిపారు. రైతులకు భరోసా అందించి వారి కళ్లలో ఆనందం చూశారని చెప్పారు. నవరత్నాల్లో భాగంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. అంతకుముందు ఆలూరు విశ్రాంతి భవనంలో ఆలూరు మండల కన్వీనర్‌గా మొలగవల్లి చిన్న ఈరన్న, కో కన్వీనర్‌గా అరికెర వీరేష్‌ను ఎన్నుకున్నట్లు ఇన్‌ఛార్జీ విరుపాక్షి తెలిపారు. వైసిపి రాష్ట్ర నాయకులు జనార్ధన్ నాయుడు, రామాంజనేయులు, చిప్పగిరి కన్వీనర్ మారయ్య, సోమశేఖర్, గోవిందు, కురవళ్లి శివ, నాగరాజు, ఆర్‌సిఎం రామాంజి, తిక్కన్న, దేవరాజు, శ్రీధర్ రెడ్డి, వీరభద్ర రెడ్డి, నాగేంద్ర, లక్ష్మన్న, షేకన్న పాల్గొన్నారు.

చెడిపోయిన చేతిపంపులకు మరమ్మతులు

ప్రజాశక్తి - కౌతాళం

మరమ్మతులు చేయిస్తున్న సర్పంచి పాల్ దినకరన్

కౌతాళం మేజర్ పంచాయతీ పరిధిలో చెడిపోయిన చేతిపంపులకు సర్పంచి పాల్ దినకరన్ మరమ్మతులు చేయించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి సహకారంతో ఈ పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ ద్వారా జంగల్ కాలనీ, బిఎస్‌ఎన్‌ఎల్ ఏరియా, ఉరుకుంద మార్గమధ్యంలో శ్మశానం దగ్గర ఉన్న బోరు, మూడు చోట్ల ఉన్న బోర్లకు మరమ్మతులు చేసి పైపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, చౌదరి బసవ, ఉప సర్పంచి సక్కరి తిక్కయ్య, ఛైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచి అవతారం, నాయకులు ఉమాపతి, భీమేష్, సమ్మద్, రాజ్ ఆహ్మద్, వార్డు మెంబర్ రామకృష్ణ, సుమన్, ఆలీ ఖాసీం, బాషా, కార్యకర్తలు చిన్న జంబయ్య, బాలు, బంటగుంట తిప్పన్న పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం

దరఖాస్తులను పరిశీలించాలి

- డిఆర్‌ఒ మధుసూదన రావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తుల వెరిఫికేషన్ అంశంపై డిఆర్‌ఒ తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిఒ ఎంఎస్ నెంబర్ 535లో ఉన్న అన్ని నిబంధనల ప్రకారం దరఖాస్తులను వెరిఫై చేయాలని తెలిపారు. సమాచార శాఖ నుంచి 368 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులతో పాటు అందుకు సంబంధించిన జాబితాను ఆయా మండలాలకు పంపినట్లు తెలిపారు. ఆ మేరకు వెరిఫికేషన్ చేసి నివేదికను పంపాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఆర్‌డిఒ హరిప్రసాద్, సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, తహశీల్దార్లు రమేష్, విజయశ్రీ, శివరామ్, జయన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ

శ్రీకాంత్ రెడ్డికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - ఆదోని

రోడ్డు ప్రమాదం తప్పి ఆదోనిలోని ఇంటికి చేరుకున్న టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డిని శుక్రవారం పలువురు నాయకులు పరామర్శించారు. పార్టీలకతీతంగా టిడిపి, కాంగ్రెస్, వైసిపి, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు తరలివచ్చి శ్రీకాంత్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి గృహం అందరితో కిటకిటలాడింది. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి నాయకులు ఉమ్మి సలీం, ఎల్‌ఎల్‌సి డిసి మాజీ ఛైర్మన్ రామస్వామి, బుద్ధారెడ్డి, ఆరెకల్ రామకృష్ణ తదితరులు వచ్చి శ్రీకాంత్ రెడ్డికి జరిగిన ప్రమాదం తీరును, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఎదురుగా ద్విచక్ర వాహనం రావడంతో డ్రైవర్ అప్రమత్తం కాకపోవడం వల్ల పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొన్నట్లు తెలిపారు. డివైడర్ మధ్యలో ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి వాహనం వేగం తగ్గిందని చెప్పారు. అలాగే వాహనంలోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడం వల్ల ఎవరికీ ప్రాణాపాయం జరగలేదని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును చూస్తే కచ్చితంగా డ్రైవర్ అయినా ప్రమాదానికి గురికావాల్సి ఉండేదని అక్కడి వారు అన్నారని శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ప్రజలందరి ఆశీర్వాదం, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తల అభిమానం ఉండడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. వాహనం పూర్తిగా ధ్వంసమైందని చెప్పారు. శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన వారిలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్, యూత్ నాయకులు శరణ్ రెడ్డి, నారాయణపురం షేక్షావలీ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప, కాంగ్రెస్ యూత్ నాయకులు దిలీప్ ఢోకా, వైసిపి సీనియర్ నాయకులు సింహం నాగేంద్ర, వైసిపి సుల్తానాపురం ఇన్‌ఛార్జీ వీరేష్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి సాయిబాబా, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, కాంట్రాక్టర్ బలరాం, టిడిపి నాయకులు శ్రీరాములు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు వెంకటేష్, కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన వ్యాపారులు, పిఒడబ్ల్యు నాయకులు సుజ్ఞానమ్మ, సిపిఐ నాయకులు గోపాల్, సిపిఐ ఎంఎల్ నాయకులు, పట్టణంలోని వ్యాపారులు, కామాక్షి నారాయణ ఉన్నారు.

శ్రీకాంత్‌రెడ్డి యోగక్షేమాలు తెలుసుకుంటున్న నాయకులు

పండ్ల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

- కమిషనర్‌కు సిపిఐ వినతి

ప్రజాశక్తి - ఆదోని

రసాయన మందులు వాడి ప్రజల జీవితాలతో చెలగాటమాడే పండ్ల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్, విజయ్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, పట్టణ నాయకులు కొత్తూరు ఈరన్న, ఎఐవైఎఫ్ అధ్యక్షులు రమేష్, నాయకులు పుష్పరాజు, పరశురామ్ మాట్లాడారు. పట్టణంలో దాదాపు 20 మంది పండ్ల వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి టన్నుల కొద్దీ పచ్చని అరటి, సపోటా, మామిడి కాయలు తీసుకొచ్చి వాటిని రూముల్లో ఉంచి రసాయనిక మందులు చల్లి మాగిస్తున్నారని తెలిపారు. వాటిని ఉదయం వీధి వ్యాపారులకు, హోల్ సేల్ ధరలకు అమ్ముతున్నారని చెప్పారు. పట్టణంలో వేల మంది అమాయక ప్రజలు కొనుగోలు చేసి వాటిని తిని రోగాలబారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పండ్ల వ్యాపారులు రసాయనిక మందులు వాడుకూడదని తెలియజేసినా నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. పండ్ల అమ్మకపుదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి దుకాణాలపై దాడులు చేపట్టాలని కోరారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేపడతామని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

- టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జీ గౌరు చరితరెడ్డి

- తిప్పాయిపల్లెలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలుకదామని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి కోరారు. శుక్రవారం పాణ్యం నియోజకర్గంలోని ఓర్వకల్లు మండలం తిప్పాయిపల్లె గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ముఖ్యఅతిథులుగా టిడిపి నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గౌరు వెంకట రెడ్డి హాజరయ్యారు. వైసిపి తిప్పాయిపల్లె గ్రామ కీలక నాయకులు, మాజీ సర్పంచి సుధాకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహ్మద్ రఫీ, రమణయ్య, కురువ రవి, రమణ రెడ్డి, మద్దిలేటితో పాటు 50 కుటుంబాలు గౌరు చరిత, వెంకట రెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండువా కప్పి స్వాగతం పలికారు. టిడిపి తిప్పాయిపల్లె గ్రామ నాయకులు భాస్కర్ రెడ్డి, కృష్ణ, మండల అధ్యక్షులు గోవిందు రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల నాయకులు లక్ష్మీ కాంత రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, మైనారిటీ నాయకులు కాల్వ రజాక్ బాషా, నన్నూరు ఖాజామియా, షంషుద్దీన్, సర్కార్, షేరు, శకునాల మురళీ రెడ్డి, సోమయాజులపల్లె నాగ మల్లేష్, సంజీవ పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ' నిర్వహిస్తున్న గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకటరెడ్డి

'వాటర్ షెడ్'పై సోషల్ ఆడిట్ తనిఖీలు

ప్రజాశక్తి-ఆలూరు

నియోజకవర్గంలో అమలవుతున్న వాటర్ షెడ్ పథకాలపై సోషల్ ఆడిట్ తనిఖీలు చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని సిఎల్‌ఆర్‌సి భవనంలో డ్వామా పీడీ అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారులు జనవరి 19 నుంచి ఈనెల 2 వరకు సామాజిక పరిశీలన చేపట్టారు. అలాగే ప్రాజెక్టులో భాగంగా కందనాతి, పెద్దహరివాణం, హాలహర్వి ప్రాజెక్టుల్లో రూ.5.97 లక్షలు ఖర్చు చేయగా రూ.1.08 లక్షలు రికవరీకి ఆదేశించారు. ప్రభుత్వం రికార్డు తనిఖీల్లో భాగంగా పనులకు, రికార్డులకు వ్యత్యాసం ఉండడంతో రికవరీ చేస్తామని పీడీ తెలిపారు. ఏపీడీ మాధవీలత, సునీల్ కుమార్, లోకేష్ రెడ్డి, మల్లికార్జున, భాస్కర్, ఏపీడీ పద్మావతి, వలీ బేగ్, నర్సరీ అధికారి లక్ష్మిరెడ్డి, ఏపీఒ పక్కీరప్ప, సురేష్, గోవిందు, నాయక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

హాజరయిన గ్రామస్తులు

'పశు బీమా'ను వినియోగించుకోండి

- పశు వైద్యాధికారి మహేష్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో ఉన్న పాడి రైతులు, గొర్రెలు, మేకలు, పందులు ఉన్న వారందరూ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి మహేష్ తెలిపారు. శుక్రవారం నేమకల్లు గ్రామం పశు వైద్య కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పశు బీమా పథకం తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఈ పథకం ఉండేదని చెప్పారు. ఈ స్థానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ పాడి రైతుల సంక్షేమం కోసం పశు బీమా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ పథకంలో ఒక కుటుంబానికి చెందిన ఐదు గేదెలకు, 50 గొర్రెలు, మేకలకు అవకాశం ఉందన్నారు. బీమా పథకం చెల్లించే వారందరికీ ఆర్థిక లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు దగ్గరలో ఉన్న పశు వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు.

4న 'మీ ప్రశ్న.. జనసేన జవాబు'

- జనసే ఇన్‌ఛార్జీ మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని అభివృద్ధి కోసం సరికొత్త తరహాలో 'మీ ప్రశ్న.. జనసేన జవాబు' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన ఇన్‌ఛార్జీ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఆయన ఆదోనిలో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని మిల్టన్ హై స్కూల్ పక్కన ఉన్న ఎస్‌కెబి ఫంక్షన్ హాలులో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదోని నియోజకవర్గ ప్రజలు, జనసేన నాయకులు, జన సైనికులు హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

- ఇఒఆర్‌డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ప్రతి పంచాయతీలోనీ ప్రజలందరూ తమ ఇంటి గుత్తులు కట్టి గ్రామాభివద్ధికి సహకరించాలని ఇఒఆర్‌డి బాలన్న కోరారు. శుక్రవారం ఆయన మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం నిధుల సమీకరణకు ఇంటి గుత్తులు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. సచివాలయ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. పంచాయతీల్లో మౌలిక సదుపాయాలకు నిధులు కొరత లేదన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కౌతాళం

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని తిప్పలదొడ్డి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... కోసిగి గ్రామానికి చెందిన హరిజన రవి (34) పనులకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడి మృతి చెందారు. గత కొన్ని రోజులుగా భార్య ఊరైన చూడిలో నివాసం ఉండేవారు. పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గురువారం రాత్రి తిప్పలదొడ్డి గ్రామ సమీపంలోని కాలువలో అదుపుతప్పి బురదలో పడ్డారు. ద్విచక్ర వాహనం కూడా అతనిపై పడడంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్తున్న కూలీలు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. భార్య లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేతన జీవులను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

- ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ వీరచంద్ర యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ వేతన జీవులను నిరాశ పరిచేలా ఉందని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆదోనిలో ఆయన బడ్జెట్‌పై మాట్లాడారు. బడ్జెట్‌లో ఒక్క వెసలుబాటు కూడా కల్పించలేదన్నారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్లుగా ఉద్యోగులు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

కురువలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్

ప్రజాశక్తి-ఆలూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా నుంచి బీసీల పార్టీ టిడిపిలో కురువ సామాజికవర్గానికి ఒక ఎంపీ, ఆలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్ కోరారు. శుక్రవారం ఆలూరులోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 4 లక్షల ఓటర్లు ఉన్న కురువ సామాజిక వర్గానికి 76 ఏళ్లుగా కుల ధ్రువీకరణ పత్రం, రాజకీయంగా ప్రధాన పదవులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మాదాసి, మాదారి కురువ సామాజికవర్గానికి అధికారులు, ప్రధానపక్షం, ప్రతిపక్షాలు అన్యాయం చేశాయని తెలిపారు. చిన్న, చిన్న పదవులతో సరిపెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. జిల్లాలో అధికార పార్టీ తమ సామాజికవర్గానికి సీట్లు ఇవ్వలేదన్నారు. టిడిపిలో తమకు సీట్లు కేటాయిస్తే అన్ని వర్గాల ప్రజలను, సామాజిక వర్గాలను కలుపుకొని గెలుపొందుతామని తెలిపారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేద న్నారు. వర్షాధారంపై జీవిస్తున్న రైతులకు ఆత్మహత్యలు, వలసలు, అప్పులు మిగిల్చారని తెలిపారు. నియోజకవర్గంలోని మొలగవల్లిలో పుట్టి పెరిగిన తనకు ఇక్కడి ప్రజల కష్టనష్టాలు తెలుసన్నారు. టిడిపి అధిష్టానం తమ సామాజికవర్గాన్ని గుర్తించి కర్నూలు ఎంపీ, ఆలూరు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. మాదాసి, మాదారి కురువ రాష్ట్ర సమన్వయ కర్త కురువ తిమ్మప్ప, మాజీ ఎంపిపి చింతకుంట బసప్ప, చింత కుంట రమేష్, బీరప్ప (కో కన్వీనర్), వీరనాగప్ప (వైస్ ఛైర్మన్), వందవాగిలి శేషగిరి, వెంకోబా, గాదిలింగ, భీమేష్, తాతప్ప, ఆలూరు శ్రీనివాసులు, మాణిక్యరెడ్డి, చంద్ర, గర్జప్ప, వీరేంద్ర, మాజీ సర్పంచి మల్లికార్జున, అరికెర ఉచ్చీరప్ప, రంగస్వామి పాల్గొన్నారు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శశికళ కృష్ణమోహన్

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

రూ.కోటితో రోడ్డు నిర్మాణం

- కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రోడ్డు నిర్మాణం పనులకు రూ.కోటి మంజూరయ్యాయని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాంట్రాక్టర్ గోవర్ధన్ రెడ్డితో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. డివైడర్లు, వీధిలైట్లు ఏర్పాటు చేసి రోడ్డు సుందరంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చర్యలు

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల సన్నద్ధత దిశగా సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణ అయిన తర్వాత ఓటర్ల తొలగింపునకు కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ఎక్కువ శాతం తొలగింపునకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అర్హులైన ఓటర్లు ఉంటే వారితో దరఖాస్తులు చేయించి వారికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుంచి హాజరయిన కలెక్టర్ సృజన

రాహుల్ గాంధీపై దాడి హేయమైన చర్య

- ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కారుపై దాడి చేయడం హేయమైన చర్య అని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో రాహుల్ గాంధీ కారుపై రాళ్ల దాడి చేశారని తెలిపారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులకు పూనుకోవడం మానుకోవాలని ఆయన పేర్కొన్నారు.

సిఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దళితులపై దాడులు, హత్యలను అరికట్టాలి

- సిఐ ఎరిషావలీకి జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వినతి

ప్రజాశక్తి - మంత్రాలయం

దళితులపై జరుగు తున్న దాడులను, హత్యలను అరికట్టి ఆట కట్టించాలని జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు సిఐ ఎరిషావలీని కోరారు. ఇటీవల సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ ఎరిషావలీని శుక్రవారం స్థానిక సిఐ కార్యాలయంలో కలుసుకుని పూలమాల వేసి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సంఘటి యోహాను మాదిగ పూలమాల వేసి సిఐని సన్మానించారు. అనంతరం జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ మాట్లాడారు. దళిత, గిరిజనులకు ఏ అన్యాయం జరిగినా నాయకుల ప్రమేయం లేకుండా కేసులు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో పనిచేసిన అధికారులు విధి నిర్వహణలో తగిన న్యాయం చేశారని తెలిపారు. కుల వివక్షతను, అంటరానితనాన్ని, భూకబ్జాలను, దోపిడీలను, దాడులను, హత్యలను నియంత్రించాలని కోరారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నరసింహులు, మండల నాయకులు చిక్కం లాజరు, మండల కార్యదర్శి గర్జి ప్రకాష్ పాల్గొన్నారు.

గోకారికి ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో గోకారికి ప్రత్యేక గుర్తింపు ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలు నగరంలోని గోకారి నగర్‌లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్దింటి గోకారి 8వ వర్ధంతి నిర్వహించారు. పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆది అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాలో భూ పోరాటంతో పాటు బీడి కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన వ్యక్తి గోకారి అని పేర్కొన్నారు. అలాంటి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు కోరారు. కర్నూలు నగర కార్యదర్శి బి.వెంకటస్వామి, పిడిఎస్‌యు మాజీ నాయకులు శేషపణి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రంగనాయకులు పాల్గొన్నారు.

గోకారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పెండింగ్ క్లెయిమ్‌లను

త్వరితగతిన పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ కె. శ్రీనివాసులు

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం సూచించిన తాజా ఆదేశాలను పరిగణలోనికి తీసుకొని పెండింగ్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు నివేదించారు. శుక్రవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్ ఫార్మ్ 6,7,8ల పెండింగ్, పోలింగ్ కేంద్రాల సదుపాయాలు, భద్రత, వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ సెంటర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా జనవరి 22వ తేదీ ప్రచురణకు ముందు ఫారం - 6, 7, 8 లకు సంబంధించి 17,500 దరఖాస్తులు, జనవరి 23 నుంచి ఇప్పటివరకు 8991 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నింటినీ ఇంటింటి వెరిఫికేషన్ చేయించి జాబితాలో పొందు పరిష్కరిస్తామన్నారు. 18-19 సంవత్సరాల యువ ఓటర్లు 21,738 మంది ఉన్నారని కళాశాలలు, విద్యాసంస్థలలో ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్‌లు నిర్వహించి నమోదుకు చర్యలు తీసుకుంటామన్నారు. డోన్‌లో 7 పోలింగ్ స్టేషనులకు ర్యాం పులు, నందికొట్కూరులో ఐదు పోలింగ్ స్టేషన్లకు టాయిలెట్ల ఇబ్బంది ఉందని త్వరితగతిన పూర్తి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. శ్రీశైలంలో ఆర్‌ఓ, నంద్యాలలో ఈఆర్‌ఓ, గడివేముల పాములపాడు, అవుకు, నంద్యాల రూరల్‌లో ఏఈఆర్‌ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో స్వీకరించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి అందిన అన్ని ఫామ్ లను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితాకు కషి చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిషన్ జారీ చేసిన తాజా నిబంధనలు, మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్, చెక్ లిస్టు తదితరాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుకు సంబంధించిన నివేదిక ప్రతిపా దనలు కలెక్టరేట్‌కు పంపి ఆమోదం పొందిన తర్వాతనే జాబితాలో తొలగించాలని ఈఆర్వో, ఏఈఆర్‌ఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు దాసు, వెంకటరెడ్డి, నియోజకవర్గాల ఈఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

వినతిపత్రం అందచేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

గ్రామ పంచాయతీలలో పని చేసే కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు తదితర నాయకులు శుక్రవానం నాడు డిపిఎల్‌ఓ రాంబాబుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి, బాల వెంకట్ సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్‌లు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా పంచా యతీ కార్మికులు గ్రామంలో మురికి కాలువలు పరిశుభ్రం చేస్తూ ప్రజా రోగ్యము పర్యావరణాన్ని కాపాడుతూ చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎప్పటికైనా వేతనాలు పెంచుతాయని ఆశతో పని చేస్తున్నా... కానీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. 1999 సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 551 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు కనీస వేతనాలు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలి కానీ జిల్లాలో ఎక్కడ అధికారులు అమలు చేయడం లేదని, కనీసం గ్రామ పంచాయతీలలో కార్మికులకు చీపురులు, బ్లౌజులు, చెప్పులు, డ్రెస్సు, నూనె వంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. జగనన్న అధికారంలోకి వస్తే మా జీవితాలు మారుతాయని ఎంతో ఎదురు చూశారు.. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేదన్నారు. చాలీచాలు వేతనాలతో పెరిగిన ధరలతో కుటుంబాలను పోషించుకోవడం పిల్లలను చదివించుకోవడం వైద్య ఖర్చులు పెనుబారంగా మారాయన్నారు. 20, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వము పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగాలు రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతాపు, శ్రీరాములు, నాగేంద్ర, దినేష్, లక్ష్మీదేవి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం

- బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

వైయస్సార్ పార్టీలోకి చేరిన వారికి సమచితస్థానం కల్పిస్తాం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం అన్నారు. కొలిమిగండ్ల లోని ఎర్రబోతుల కార్యాలయంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, పేరం సూర్య నారాయణరెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రజకులు యాదవులు 40 కుటుంబాలు టిడిపిని వీడి బనగానపల్లె నియోజకవర్గ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపిలో చేరారు. పెద్దవెంతుర్ల పాణ్యం సుబ్బరాయుడు, నరేష్, సురేష్, ఇటిక్యాల ఓబులేసు, రాజు, సూర్యనారాయణ రెడ్డిలతోపాటు తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని అలాంటి ముఖ్యమంత్రిని మరోమారు గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలంతా ఏకతాటి మీద ఉన్నారని చెప్పారు. అందులో భాగంగానే టిడిపికి సంబంధించిన రజకులు, యాదవులు ఆ పార్టీని విడి వైఎస్ఆర్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారందరికీ వైఎస్ఆర్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం కొలిమిగుండ్లలోని నాయన పల్లె చెరువు దగ్గర రూ.10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న ధోబి ఘాటు నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, బీగాల వెంకట సుబ్బయ్య, ఎంకె నాయుడు, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మొలక రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన నాయకులతో ఎమ్మెల్యే

కేంద్ర బడ్జెట్‌లో ..

విద్యారంగానికి అన్యాయం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం అబద్దాలతో కూడి, విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ విమర్శించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వాస్తవాలకు బహు దూరంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో 28 శాతం విద్యార్థినుల ఎన్రోల్మెంట్ పెరిగించనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజనీ రింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినుల చేరిక 43 శాతంగా ఉందని, ప్రపం చంలోనే ఇది అత్యుత్తమమైందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టాక విద్యార్థినులు చదువులకు దూరమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, కేంద్రీయ పాఠశాలలు, నవోదయల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి ఒకటి పాయింట్ ఎనిమిది కోట్ల మంది యువతను స్కిల్డ్ యువతగా తీర్చిదిద్దామనని తెలిపారు. ఎన్ని లక్షల యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన ఐటిబలు, బఐటీలు, మెడికల్ కళాశాలలు, బఐఎంలు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారుగానీ, ఆయా కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. ప్రభుత్వమే 1908 పైగా ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ 4 యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందన్నారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూల్స్ తదితర ఏర్పాటు చేసినట్లు చెప్పినా దేశంలో నూతన విద్యాసంస్థలు ఎక్కడా ప్రారంభం కాలేదన్నారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలనీ వారు అన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి - టిడిపిలోకి 60 కుటుంబాలు చేరిక

పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - మహానంది

కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ ఒకటేనని శ్రీశైలం నియో జకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాల యాన్ని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా నాయకులు పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం మహానంది గ్రామానికి చెందిన భూపతి శ్రీనివాసులు, భూపతి రామచంద్రుడు, లక్ష్మీనారాయణ గౌడ్, సుర సుర వెంకటరమణ, భూపాల్, లక్ష్మీనారాయణ యాదవ్‌లతో పాటు మరో 60 కుటుంబాలు వైసిపి నుండి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబును 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసుకు నేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నురూ రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, శివ,ఆర్ ఎస్ గాజులపల్లే సర్పంచ్ అస్లాం భాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు అష్టదిగ్గజకవి పింగళిసూరన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల ప్రాంతానికి చెందిన ప్రాచీన కవి, అష్టదిగ్గజాలలో ఒకరైన పింగళి సూరన జీవితము, సాహిత్యము తెలిపే పుస్తకాన్ని ఆదివారం నంద్యాల పట్టణములో ఆవిష్కరించనున్నట్లు విశ్రాంత అంతర్జా తీయ శాస్త్రవేత్త డా. రవీంద్రనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాతృ భాషాపరిరక్షణ సమితి, నంది రైతు సమాఖ్య సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 4న రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరి యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ సభకు ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలతో పాటు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. భావితరాల్లో సాహిత్య అభిలాషను నింపి ప్రాచీన సాహిత్యం పట్ల అభిమానం పెంచాలనే ఆశయంతో నిర్వహిస్తున్న సాహిత్య ప్రియులు హాజరుకావాలని కోరారు.

విద్యార్థినీలను అభినందిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలవాలి

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆకాంక్షించారు. శుక్రవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా డోన్ టీం క్రికెట్ అమ్మాయిలు జిల్లా ఫస్ట్ వచ్చి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సెలెక్ట్ అయిన వైఎస్ నగర్ సచివాలయంకు చెందినటువంటి విద్యార్థినిల క్రికెట్ టీంకు మున్సిపల్ చైర్మన్ అల్ ద బెస్ట్ చెప్పి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సప్తశైల రాజేష్ మాట్లాడుతూ ఈనెల 6 వ తేది వైజాగ్‌లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది విజేతలుగా నిలవాలని సూచించారు. కౌన్సిలర్ కె.నాగేంద్ర,పిఈటి సుధాకర్,నారాయణ,సుజాత,అఫ్రోజ్,మరియు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ యు.మద్దిలేటీ, ఎస్ పిపి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం అందిస్తున్న అన్నప్రసాద వితరణకు రూ. 1,00,100 విరాళంను ఎమ్మిగనూరుకు చెందిన డి.విమలాక్షమామ్మ, శుక్రవారం అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసిన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలి

- ఎపి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోనే స్థానిక మార్కెట్ యార్డులో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సమరానికి సిద్ధం, అదేవిధంగా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార పరిచయ కార్యక్రమాన్ని వైయస్సార్సీపి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్సీపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. ఈ సమావేశంలో నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార మాట్లాడుతూ ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సీఎం జగనన్న ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు రావడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా పరిసర ప్రాంతాల్లో బాల్యం నుంచి డాక్టర్ స్థాయి వరకు తన జీవనమనగడ జరిగిందని నియోజవర్గ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు. పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలకు అండగా ఉంటానని, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఆశీర్వదించాలని కార్యకర్తలను కోరారు. అనంతరం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ నాడు ప్రజల ఆశీర్వాదంతో నియోజవర్గంలో తాను బలపరిచిన అభ్యర్థి భారీ మెజార్టీ సాధించడం జరిగిందని, అయినా అధికార పార్టీలో ఉన్న ఎన్నో అవమానాలు, దుష్ట నాయకుల రాజకీయ కుతంత్రాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. దళిత ద్రోహిగా చిత్రీకరించేందుకు, తాను గెలిపించిన అభ్యర్థి పక్క నియోజకవర్గంలో ఉన్న వ్యక్తి ఇచ్చే పరిచయాలు పెంచుకొని, టిడిపి నాయకులను ఆదరించి కుట్రలకు పాల్పడిన ఏనాడు నియోజవర్గంలో ఎమ్మెల్యేకు ఇబ్బంది కనపరచలేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తినని, వచ్చే ఎన్నికలలో ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహత్, జబ్బర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మొల్ల షరీఫ్, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ష పోగు ప్రశాంతి,బొల్లెద్దులరామకృష్ణ కౌన్సిలర్ చిన్న రాజు,వైసిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఉమ్మడి జిల్లాల మైనార్టీ జోనల్ ఇంచార్జ్ అబుబుకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బద్దుల శ్రీకాంత్, అబ్దుల్ జబ్బర్,వివిధ మండలాల జడ్పిటిసిలు పుల్యాల దివ్య, జగదీష్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు రవి యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ఫోటో మాట్లాడుతున్న ఆత్మకూరు ఏడి

ఈ కేవైసీ తప్పనిసరి : ఎడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు తమ పొలాల్లో రబీ సీజన్ పంటలు వేసిన రైతులకు ఈకేవైసీ తప్పనిసరి అని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని నందికుంట గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రబీ పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తూ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలిపారు. జొన్న పంటను నాణ్యతను బట్టి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ మండల చైర్మన్ పెద్ద పుల్లారెడ్డి కమిటీ సభ్యులు, గ్రామ వ్యవసాయ సహాయకుడు శివకృష్ణ నాయక్,ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

మార్చి 3న పల్స్ పోలియో

- విజయవంతం చేద్దాం : డిఎంహెచ్‌ఒ

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మార్చి 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు పక్క ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత మెడికల్ అధికారులను జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ ఆదేశించారు. శుక్రవారం నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ఎంసిఎచ్ బ్లాక్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఆర్. వెంకటరమణ అధ్యక్షతన, డబ్ల్యూ హెచ్ ఓ సర్వేలెన్సు అధికారి డాక్టర్ భవాని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్. ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమము నందు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. డాక్టర్ భవాని పోలియో వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది దాని నిర్మూలన ఎలా జరుగుతుంది, పల్స్ పోలియో కార్యక్రమం ప్రత్యేకతను గురించి వివరించారు. ప్రస్తుతం మన దేశంలో 1 పోలియో కేసులు కూడా నమోదు కాలేదని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో మార్చి 3,4,5వ తేదీలలో జరుగు తుందని, 3 వ తేదీ బూత్ లెవెల్, 4,5 వ తేదీలలో గృహములను సందర్శించి 0 నుండి 5 సంవత్సరాల లోపు మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్, కాంతారావు నాయక్, డాక్టర్. జగదీశ్ చంద్రారెడ్డి, డాక్టర్, సునీత, డాక్టర్. చెన్నకేశవులు, డాక్టర్. రూపేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్ ఆర్‌టిసి డిపోలో మెగా ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-డోన్

డోన్ ఆర్‌టిసి డిపోపరిధిలోని శుక్రవారం ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహించామని డిపోమేనేజర్ ఎం.శశిభూషన్ తెలిపారు. ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చే విషయంలో భాగంగా సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగికి ముఖ్యంగా డ్రైవర్లకు వారి హెల్త్ ఫిట్‌గా ఉండటం కోసం తరచుగా మెడికల్ చెకప్‌లు చేయిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు డోన్ డిపో గ్యారేజ్‌లో వాణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డోన్ వారి సహకారంతో ఆర్‌టిసి డోన్ డిపోలో పనిచేసే ఉద్యోగులకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా సుమారు వందమంది ఉద్యోగులను చెక్ చేసి మందులు పంపిణీ చేశారు. వారికి బిపి, షుగర్, ఇసిజి పల్స్ రేటు మొదలైనవి చెక్ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం డిపో మేనేజర్ శశిభూషణ్ ఆధ్వర్యంలో డాక్టర్ హరీష్, కోఆర్డినేటర్ నాగరాజు, వాణిసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

3, 4 తేదీలలో తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-డోన్

గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి సరఫరా అయ్యే పైప్‌లైన్ కొండపేట సమీపాన లీకేజీ వలన డోన్ మున్సిపాలిటీపరిధిలో ఈనెల 3,4 తేదీలలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని డోన్ మున్సిపల్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని 5వ తేది ఉదయం నుంచి యధామిధిగా నీటిసరఫరా అతుందని ప్రకటించారు.

టీడీపీ నుంచి వైసీపీ లోకి చేరిన నాయకులు

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - ప్యాపిలి

మండలంలో నేరెడుచెర్ల గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్సీపీలోకి చేరాయి. సర్పంచ్ అనిల్ కుమార్, గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెస్సార్ ఆధ్వర్యంలో కంబగిరి రాముడు, గుట్టలపల్లి బాలు, తాతయ్య, వెంకటరాముడు, వడ్డే లింగన్న, మద్దిలేటి స్వామి, గోవిందు, దూదేకుల హుస్సేన్,రాజబాబు, రవికుమార్,లింగన్న,కర్ణ తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాయన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామి రెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జున రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి తదితరులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీ కోసం కృషి చేస్తాను : సికిందర్ బాష

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

భావితరాల భవిష్యత్తు కోసమే స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ ఏర్పడినదని పార్టీ ఆశయాల కోసం కృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త సయ్యద్ మహమ్మద్ సికిందర్ బాష పేర్కొన్నారు. సుండిపెంటలో తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికిందర్ బాష మాట్లాడారు. శ్రీశైలం నియోజకవర్గం చరిత్రలో ఇప్పటివరకు ఇతర రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీకి సీటు కేటాయించ లేదన్నారు. పార్టీ వ్యవస్థాపకులు మాజీ జెడి వి.వి. లక్ష్మీనారాయణ నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని పూర్వ విద్యార్థుల సూచనలకు అను గుణంగా నడుచు కుంటానని తెలిపారు. స్థానికంగా ఉన్న విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం పలు సమస్యలపై దృష్టి సారిస్తానని పార్టీ అధ్యక్షుల ఆశయాల కోసం కృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీకి సమన్వయకర్తగా నియమించి నందుకు పార్టీ అధ్యక్షుల వారికి రుణపడి ఉంటాను అన్నారు.

జనసేన పార్టీలో చేరుతున్న మండలానికి చెందిన యువకులు

పార్టీని బలోపేతం చేస్తాం : జనసేన

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

శ్రీశైలం నియోజకవర్గంలో జనసేన పార్టీని రాబోయే ఎన్నికల్లో బలోపేతం చేస్తామని జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త అశోక్, బండి ఆత్మకూరు జనసేన పార్టీ అధ్యక్షుడు బండపల్లి సురేంద్ర తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకుడు సమన్వయకర్త అశోక్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి బలోపేతం చేస్తామని రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపితో కలిసి పోటీ చేస్తాయని పార్టీ ఆదేశాల ప్రకారం జన సైనికుల పనిచేయాలన్నారు. నారాయణపురం గ్రామానికి చెందిన శేఖర్ రాజేష్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. అదేవిధంగా బికోడూరు గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సభ్యులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండలానికి చెందిన శాలిబషాన్ బాషా, సీనియర్ నాయకులు మల్లికార్జున, జనసైనికులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు ఘనంగా సత్కారం

ప్రజాశక్తి - గడివేముల

తహసిల్దార్ శ్రీనివాసులు చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళుతున్నందువల్ల జడ్పిటిసి ఆర్ బి. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాసులు ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను పరిష్కరించి మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారని బదిలీపై వెళ్లిన చిత్తూరు జిల్లాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన మండల ప్రజలకు చేసిన సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన తాసిల్దార్ కు సత్కరిస్తున్న దృశ్యం

నూతన అధికారుల బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నూతన ఆర్డీఓగా మల్లికార్జున రెడ్డి బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఫైల్ పైన సంతకం పెట్టి ఛార్జ్ తీసుకున్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన డిఆర్ఓ

నంద్యాల జిల్లా రెవిన్యూ అధికారిగా పద్మజ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం నంద్యాలలోని డిఆర్ఓ ఛాంబర్‌లో మధ్యాహ్నం 12:10 గంటలకు డిఆర్ఓ బి పుల్లయ్య నుండి ఆమె బాధ్యతలు తీసుకోని ఫైల్ పైన సంతకం చేశారు. పద్మజ స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ప్రాంతీయ ఉప సంచలకులుగా పని చేశారు. గతంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో అప్పటి కలెక్టర్ ముకేశ్ కుమార్ పిరియడ్‌లో ఆమె కర్నూలు డివిజనల్ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహి ంచారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖలో ఆర్‌డిడిగా పని చేస్తున్న ఆమె తన మాతృ సంస్థ రెవిన్యూకు వచ్చారు.

మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

నంద్యాల మున్సిపల్ కమిషనర్ గా నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమీషనర్ సి. రవిచంద్రా రెడ్డి నుండి బాధ్యతలు తీసుకున్నారు.గిద్దలూరు కు చెందిన నిరంజన్ రెడ్డి నూజివీడు, సత్తెనపల్లి, మున్సిపాలిటీలో పనిచేయడం తోపాటు ఒంగోలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలో ను పని చేశారు. అక్కడినుండి నర్సరావుపేట మున్సిపాలిటీలో కమిషనర్‌గా బదిలీ కాగా అక్కడికి వెళ్ళడానికి సుముఖత చూపక పోవడంతో హెడ్ ఆఫీస్ లో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం చెప్పడం తో అక్కడ రిపోర్ట్ చేశారు. అనంతరం ఎన్నికల వేళ నిరంజన్ రెడ్డిని నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఆయన నంద్యాల మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యత లు చేపట్టారు.

రుద్రవరం ఎంపిడిఒగా రామచంద్ర

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండల ఎంపీడీవోగా ఎన్ రామచంద్రను ఉన్నతాధికారులు నియమి ంచారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహి స్తున్న మధుసూదన రెడ్డిని కడప జిల్లా కాశినా యన మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో కడప జిల్లా సుండుపల్లె మండలం ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న రామ చంద్రను బదిలీపై రుద్రవరం మండలానికి ఉన్నతాధికారులు నియమించారు. దీంతో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరిస్తారని మండల పరిషత్ అధికారులు తెలిపారు.

అనాథ మృతదేహానికి 'ఆ నలుగురు' అంత్యక్రియలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని సీతారామాపురం మెట్ట సమీపంలో గుర్తుతెలియని మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి (సుమారు 40 సంవత్సరాలు) రహదారి పక్కన సహజమరణం చెందాడు. రహదారి నిర్మాణ పనులు చేస్తున్న వారు, బేతంచెర్ల పోలిసు వారికి సమాచారం ఇవ్వగా, పోలీసు వారు పంచనామా చేసి, గుర్తుతెలియని శవంగా నిర్ధారణ చేసి, మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించమని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు బాషను కోరారు. వన్నూరు బాష ఆయన సభ్యబృందంతో, బేతంచెర్ల స్మశానంలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, లక్ష్మీరాఘవ, యూసుఫ్, నాగేశ్వర రెడ్డి, అక్బర్, సద్దాం, మభాష తదితరులు పాల్గొన్నారు.

పాడే మోస్తున్న ఆ నలుగురు సంస్థ సభ్యులు

బాబుతోనే యువత అభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్రంలో ఉన్న యువత అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని ఎం లింగాపురం గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ నారాపురెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో యువతకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెగా డీఎస్సీ పేరుతో యువతను మోసం చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పుడైనా యువత మేలుకొని టిడిపి అధికారంలోకి వచ్చేదాకా సైనికుల పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్, రాధాకృష్ణ రెడ్డి, శివశంకర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,మాడుగుల శేఖర్, ఎస్సీ సెల్ జిల్లా సభ్యుడు మారేన్న,శివకుమార్, దాసు, ధర్మరాజు, ఆంజనేయులు, పెద్దరాముడు,బోయ కృష్ణ,పురుషోత్తం,తిరుపతయ్య,లాజరేసు,పెద్ద యేసు,గడ్డం మారెన్నా,మద్దిలేటి,నాగార్జున,మాసుమయ్యా,చంద్రగౌడ్ బుచ్చిరెడ్డి, శివారెడ్డి, జెహురూళ్ళ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న దృశ్యం

'వైఎస్ఆర్ ఆసరా' విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

వైయస్సార్ ఆసరా కార్యక్రమం విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి కోరారు. శుక్రవారం అంబటి గురివిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో 'వైయస్సార్ ఆసరా కార్యక్రమం' ఆదివారం మధ్యాహ్నం 3-00 గంటలకు కొలిమిగుండ్ల మండలం సాయిబాబా కళ్యాణ మండపం నందు ఉంటుందని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు,సర్పంచ్ లు,వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు,బూత్ కమిటీ కన్వీనర్లు సభ్యులు,వైయస్సార్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు, పొదుపు సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

తాహశీల్దార్‌లకు సన్మానం


తాసిల్దార్ ను సన్మానిస్తున్న అబ్దుల్ సలాం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని సిరివెళ్ల మండల తాసిల్దార్ షేక్ మొహిద్దిన్‌ని నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం శుక్రవారం సన్మానించారు. తాసిల్దార్ షేక్ మొహిద్దిన్ ఎన్నికల విధుల లో భాగంగా తాత్కాలికంగా బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, సర్వేయర్లు సన్మాన కార్యక్రమంలో పాల్గొని తాసిల్దార్ సేవలను కొనియాడారు. రెవెన్యూ కార్యాలయ సమావేశ భవనంలో తాసిల్దార్‌కి పూలమాలలు వేసి పట్టు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. అబ్దుల్ సలాం మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ విజయవంతంగా విధులను నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

కొత్తపల్లి : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బదిలీ ఉంటుందని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. శుక్రవారం బదిలీపై వెలుతున్న ఆయనకు సిబ్బంది స్థానిక కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధుల్లో భాగంగా బదిలీ అవ్వడం సాధారణమన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తనకు ఎంతగానో సహకారం అందించారన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలందిం చడంలో నాకు సహకరించి ప్రతి అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిబ్బంది ఆయనను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఆర్ఐ జహంగీర్ బాష, వీఆర్వోలు బాబుమియా, రామసుబ్బయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ సన్మానిస్తున్న దృశ్యం

డిప్యూటీ తాహాసిల్దార్ మధుకి ఘన సన్మానం

డోన్ : ఉత్తమ సేవలందిస్తున్న డోన్ డిప్యూటీ తాహాసిల్దార్ మధుకి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా నంద్యాల జిల్లా ప్రభుత్వ యంత్రాంగము గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రమును అందజేసిన సందర్భమును పురస్కరించుకొని శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహాసిల్దార్ పి మధు కు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు, వినియోగదారులకు, పార్టీలకు అతీతంగా కుల ఆదాయ సర్టిఫికెట్లు సత్వరమే తయారు చేయించి విద్యార్థులకు ప్రజలకు అమూల్యమైన సేవలు అందిం చినందుకు డిప్యూటీ తాసిల్దార్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా మల్లికార్జున స్వామి, చాముండేశ్వరి, సూర్య, పద్మావతి, మాధవిలత,వడ్డే సుజాతమ్మ, వనం లక్ష్మీదేవి, ధనుంజయగౌడు, సోమన్నగౌడు,వంశీకృష్ణ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ' వజ్రాయుధం : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వ్యవసాయ కూలీలకు వజ్రా యుధం లాంటిదని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ ఉపాధి హామీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఏపీవో వస్తుందా మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతంలో పనులు లేక వలసలు వెళ్లే కుటుంబాలకు గ్రామంలోనే పనులు కల్పించి వారి పిల్లలకు చదువు అందేలా చేయడానికి ఉపయోగపడిందని తెలిపారు. ఈ పథకం సమర్ధంగా పనిచేయుటకు జాతీయ ఉపాధి హామీ సిబ్బంది గ్రామీణ ప్రజల సహకారం ఎంతో తోడ్పాటు అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎంపీడీవో అని ఖాన్, గ్రామీణ ఉపాధి హామీ ఈసీ లు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

గడ్డివాముల దగ్ధం

- రైతులకు అండగా ఉంటాం : రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని పాపసాని కొట్టాల గ్రామం నివాసి అయిన ఎద్దుల నరసింహారెడ్డి, పాపసాని ఎల్ల నాగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డిల గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున నిప్పు పెట్టడంతో నాలుగు గడ్డివాములు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. బాధిత రైతుల కుటుంబాలు పశువులకు మేత కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డివాములు కాల్ పోవడంతో సుమారు రెండు లక్షలకు పైగా నష్టం వాటికడంతో లబోదిబో అంటూ రోదించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, కన్వీనర్ కుంచె తిరుమలేశ్వర్ రెడ్డి పాపసాని కొట్టాల గ్రామానికి వెళ్లి కాలిపోయిన గడ్డివాముల పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని గుల్ల సింగవరం గ్రామంలో కుమ్మరి మద్దిలేటి స్వామిపై దాడి చేసి గాయపరిచిన పోతులి భూపాల్ రెడ్డిని శుక్రవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తిరుపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గురువారం గ్రామానికి చెందిన మద్దిలేటి స్వామి పై కొడవలితో హత్య చేయాలన్న ఉద్దేశ్యంతో పోతుల భూపాల్ రెడ్డి దాడి చేయడం జరిగిందని ఈ విషయంపై కేసు నమోదు చేసి నిందితుడు కోసం గాలిస్తుండగా బుల్లసింగవరం గ్రామం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. ఏ ఎస్ ఐసుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుల్ ప్రసాదు పాల్గొన్నారు.

ముద్దాయిని అరెస్టు చేసిన ఇన్చార్జి ఎస్ఐ తిరుపాల్

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.421/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు/వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు / R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2 / R2 చనిపోయి నందున వారసులను చేర్చుటకు వారసుల అర్జి సకాలంలో దాఖలు చేయక జరిగిన 348 రోజులు ఆలస్యమును మన్నించుటకుగాను R7/D7 U/Sec 5 లిమిటేషన్ ఆక్టు కింద అర్జీ దాఖలు చేయగాని R7 ప్రపోజు పార్టీ అయిన మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**,
అర్జిదారు/ వాది పరం అడ్వకేట్.
నంద్యాల

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.424/2023 IN IA. No.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్ & జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594 శ్రీనివాస నగర్, రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు/ R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో IA.NO. 405/2018 లోని R2/D2 చనిపోయినందున సదరు D2/R2 లకు వారసులు చేర్చుటకు జరిగిన ఆలస్యము వారసుల అర్జీ దాఖలు చేయుటలో జరిగిన అర్జీ పైన OBATEMENT set aside చేయుటకు అర్జీ U/O 22 Rule 9 c.p.c దాఖలు చేసిన దానిపైన R7 ప్రపోజు పార్టీకి ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**
అర్జిదారు/వాదిపరం అడ్వకేట్,
నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
I.A.NO.422/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H.No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు /R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/R2 చనిపోయి నందున సదరు దావలోని IA. NO.405/2018 లో వారసులను చేర్చుటకు గాను పైకోర్టు లో U/O 22 Rule 4 సీపీసీ వారసుల అర్జీ దాఖాలు చేయగా సదరు అర్జీ పైన R7 ప్రపోజు పార్టీకీ ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ : 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**
అర్జిదారు/ వాది పరం అడ్వకేట్,
నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.423/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7.జయశ్రీ భర్త అశోక్, H.No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు/ R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/R2 చనిపోయి నందున వారసులను చేర్చుటకు వారసుల అర్జి సకాలంలో దాఖలు చేయక జరిగిన 369 రోజులు ఆలస్యమును మన్నించుటకుగాను U/Sec 5 లిమిటేషన్ ఆక్టు కింద అర్జీ దాఖాలు చేయగాని R7 ప్రపోజు పార్టీ అయిన మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**
అర్జిదారు/వాది పరం అడ్వకేట్, నంద్యాల

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.420/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H.No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు /R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/R2 చనిపోయి నందున సమీప వారసురాలు అయిన కుమార్తె జయశ్రీ ని R7/D7 గా దావాలో చేర్చుటకు మీ పైన వారసు అర్జీ U/O 22 Rule 4 cpc దాఖలు చేసినందున అందుపైన మీకు అనగా R7 ప్రపోజు పార్టీకీ ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇటు
V. **రామచంద్రరావు**,
అర్జిదారు/ వాది పరం అడ్వకేట్.
నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.419/2023 IN IA. No.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్ & జిల్లా. ...అర్జీదారు/వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H.No.25/594, శ్రీనివాస నగర్, రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు / R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/R2 చనిపోయినందున సకాలంలో దావాలో వారసులు చేర్చుటకు దాఖలు చేయనందున ధావాను OBATEMENT set aside చేయుటకు అర్జీ U/O 22 Rule 9 c.p.c దాఖలు చేసిన దానిపైనR7 ప్రపోజు పార్టీకి ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**
అర్జిదారు/ వాది పరం అడ్వకేట్. నంద్యాల

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.418/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు /R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/R2 చనిపోయి నందున సదరు D2/R2 కు సమీప వారసురాలు అయిన కుమార్తె ని వారసుగాను D7 గా దావాలో చేర్చుటకు U/O 22 Rule 4 సీ.పీ.సీ అర్జీ దాఖలు చేసినందున అందుపైన మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**
అర్జిదారు/ వాది పరం అడ్వకేట్.
నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.417/2023 IN IA. NO.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594, శ్రీనివాస నగర్, నియర్ రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు /R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/2వ రెస్పాండెంట్ చనిపోయినందున సకాలములో వారసు అర్జి దాఖలు చేయక జరిగిన 369 రోజులు ఆలస్యమును మన్నించుటకుగాను U/Sec 5 of లిమిటేషన్ ఆక్టు కింద అర్జీ దాఖాలు చేయగాని R7 ప్రపోజు పార్టీ అయిన మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైకోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V.**రామచంద్రరావు**,
అర్జిదారు/వాది పరం అడ్వకేట్. నంద్యాల

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి
కోర్టు :: నంద్యాల
IA.NO.416/2023 IN IA. No.405/2018 IN O.S.NO.193/2018

రామాయణం అలివేలు మంగమ్మ భర్త వెంకటసుబ్బయ్య, H. No.25/395/4, సలీం నగర్ నంద్యాల టౌన్ & జిల్లా. ...అర్జీదారు /వాది

వర్సెస్

బైరెడ్డి నాగార్జున రెడ్డి & వగైరాలు
R7. జయశ్రీ భర్త అశోక్, H. No.25/594, శ్రీనివాస నగర్, రాయలసీమ హాస్పిటల్, నంద్యాల టౌన్ & జిల్లా.
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు /R7 ప్రపోజు పార్టీ

పై నెంబరు దావాలో D2/2వ రెస్పాండెంట్ చనిపోయినందున సకాలంలో వారసు అర్జీ దాఖలు చేయక దావాలో OBATEMENT set aside చేయుటకు పై అర్జీ U/O 22 Rule 9 c.p.c దాఖలు చేసిన దానిపైన R7 ప్రపోజు పార్టీకి ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట తేదీ. 14-2-2024 న ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 14-2-2024

ఇట్లు
V. **రామచంద్రరావు**,
అర్జిదారు/వాది పరం అడ్వకేట్.
నంద్యాల.